www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 12 జనవరి 2024
5
తిరుపతి

బంగారు ఆభరణాల వితరణ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి స్థానిక పట్టణానికి చెందిన ఎంజి.స్వరూప్, లక్ష్మి దంపతులు రూ.4.70లక్షల విలువచేసే బంగారు ఆభరణాలను ఆదివారం వితరణ చేశారు. అమ్మవారికి వినియోగించే నుదుటి పట్టి, ముక్కర, ముక్కు పుడకలన దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులుకు అందజేశారు. అనంతరం దాత కుటుంబానికి ఆలయ మర్యాదలతో దర్శన ఏర్పాట్లు చేశారు. బియ్యపు పవిత్రారెడ్డి పాల్గొన్నారు.

నేతలు సేఫ్

- అధికారులు బలి
- తిరుపతి పార్లమెంట్ ఉపఎన్నికల్లో దొంగ ఓట్లు
- పోలీసులను సస్పెండ్ చేసిన డిఐజి

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: తిరుపతి పార్లమెంట్ ఉపఎన్నికల్లో అధికారపార్టీకి కొమ్ము కాసిన అధికారులు ఒక్కొ రోజు ఒక్కొక్క అధికారి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అవుతున్నాయి. ఇంతకుముందు తిరుపతి మున్సిపల్ మాజీ కమిషనర్, అన్నమయ్య జిల్లా కలెక్టర్‌గా పనిచేసి సస్పెన్షన్‌కు గురైన గిరీష తరువాత తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్‌గా పనిచేసి విజయవాడ మెప్మా అసిస్టెంట్ డైరెక్టర్‌గా బదిలీ అయిన చంద్రమౌళీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేశారు. ఆ తరువాత తిరుపతి అర్బన్ తహశీల్దార్‌గా పని చేసిన జయరామయ్య, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్‌గా పనిచేసిన భాస్కర్‌ను సస్పెండ్ చేయడమే కాకుండా తిరుపతి అర్బన్ తహీల్దార్ కార్యాలయంలో పనిచేసిన ఔట్సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్లను గతంలో ముగ్గురిని సస్పెండ్ చేయడం జరిగింది. ఇప్పటివరకు 22మందిని ఎన్నికల సంఘం సస్పెండ్ చేయడం విశేషం.

తాజాగా పోలీసులను సస్పెండ్ చేస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ కావడంతో తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నికలు మొత్తం దొంగ ఓట్లతోనే అధికార పార్టీ గెలిచిందని భావన ప్రజల్లో ఏర్పడింది. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘం క్రిమినల్ కేసు నమోదు చేయడానికి కూడా ఆలోచిస్తున్నట్టు సమాచారం. దొంగ ఓట్లు వేసిన వారిని ప్రతిపక్ష పార్టీలు పట్టుకొని పోలీసులకు అప్పజెప్పిన వారు విడిచిపెట్టడమే కాకుండా సాక్ష్యం కూడా తారుమారు చేశారని ఆరోపణలు రావడంతో కేంద్ర ఎన్నికల సంఘం ప్రతి ఒక్కరిపై ఆగ్రహంతో ఉంది. ప్రతిరోజు అధికారులు సస్పెండ్ అవుతుండగా రాజకీయ నేతలు మాత్రం సేఫ్‌గానే ఉన్నారని నగరవాసులు చర్చించుకుంటున్నారు.

సాక్షులను కాపాడమే పోలీసులు చేసిన నేరం...

ప్రతిపక్ష పార్టీలు తిరుపతి పార్లమెంటు ఎన్నికల్లో దొంగఓట్లు వేసిన వారిని జిల్లా ఎస్పీతోపాటు తిరుపతి తూర్పు పడమర అలిపిరి పోలీసులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని అప్పజెప్పడం జరిగింది. అయితే అధికార పార్టీ వాళ్లు ఈ పని చేయించడం వల్ల పోలీసులపై నేతల ఒత్తిడితో వారిని వదిలిపెట్టారు. దాని ఫలితం ఇప్పుడు పోలీసులు సస్పెండ్ గురికావడం విస్మయం కలిగిస్తుంది.

తిరుపతి పార్లమెంట్ ఉప ఎన్నికల్లో 35 దొంగఓట్లు సృష్టించడం జరిగింది. అయితే ఈ ఓట్లు అలాగే ఉన్నాయా రాబోయే అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో ఈ ఓట్లు తొలగించారా లేదా అన్న అనుమానాలు ఓటర్‌కు కలుగుతుంది. ఏపీలో దొంగ ఓట్ల వ్యవహారం రోజురోజుకూ ముదిరిపోతోంది. ఇది వరకే టీడీపీ, అధికార పార్టీ వైసీపీ నేతలు ఢిల్లీకి వెళ్లి కేంద్ర ఎన్నికల సంఘానికి సైతం రాష్ట్రంలో దొంగ ఓట్లపై పరస్పరం ఫిర్యాదు చేసుకున్నారు.

పోలీసులపై ఈసీ కొరడా..

తిరుపతి ఈస్ట్, వెస్ట్ సీఐలతో పాటు తూర్పు పోలీస్ స్టేషన్ ఎస్సై జయస్వాములు, హెడ్ కానిస్టేబుల్ ద్వారకానాథ్ రెడ్డిని సైతం ఈసీ సస్పెండ్ చేసింది. అలిపిరి పోలీస్ స్టేషన్ అప్పటి సీఐ దేవేంద్ర కుమార్, విఆర్‌కు బదిలీ చేశారు. తిరుపతి లోక్‌సభ ఉపఎన్నిక సమయంలో దొంగఓట్లు ఉన్నాయని ఫిర్యాదులు చేసినా ఉద్దేశపూర్వకంగా కేసును తప్పుదోవ పట్టించారని ఈ పోలీసులపై అప్పటినుంచి ఆరోపణలు ఉన్నాయి. సాక్ష్యాధారాలు లేవని కేసును కొట్టివేశారన్న సంగతి తెలిసిందే. తిరుపతి లోక్‌సభ ఉపఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి గురుమూర్తి విజయం సాధించారు. ఈక్రమంలో తిరుపతి లోక్‌సభ ఉపఎన్నిక లో దొంగఓట్ల వ్యవహారంపై పోలీసులపై ఎన్నికల సంఘం కొరడా ఝుళిపించింది. తిరుపతి ఎంపీ ఉప ఎన్నిక సమయంలో అప్పటి తిరుపతి సిటీ తూర్పు, పశ్చిమ సీఐలుగా విధులు నిర్వహించిన శివప్రసాద్ రెడ్డి, శివప్రసాద్‌లపై ఈసీ వేటు వేసింది. ఈసీ ఆదేశాల మేరకు అనంతపురం రేంజ్ డీఐజీ అమ్మిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

నియంత జగన్‌ను గద్దె దింపడమే లక్ష్యం

ప్రజాశక్తి- తిరుపతి (మంగళం) : రాజశేఖర్‌రెడ్డి బిడ్డ తెలంగాణలో ఓ నియంతను గద్దె దించడం జరిగిందని, ఏపీలో ఉన్న మరో నియంత జగన్ అన్నను గద్దె దింపడం కోసం, ప్రత్యేక హోదా సాధన కోసం వైఎస్ఆర్ బిడ్డ కాంగ్రెస్ పార్టీలో చేరిందని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి స్పష్టం చేశారు. ఆమె ఆదివారం చిత్తూరు జిల్లా నగరి బహిరంగ సభలో పాల్గొని మాట్లాడుతూ ప్రత్యేక హోదా పదేళ్ళు కావాలన్న చంద్రబాబు నాయుడు, తాము అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా సాధిస్తామని జగనన్న ప్రత్యక్షంగా ఒకరు, పరోక్షంగా మరొకరు రాష్ట్రంలో ఒక్క సీటు కూడా లేని బిజెపితో ట్రైయాంగిల్ లవ్‌లో వున్నాయని ఎద్దేవా చేశారు. జగనన్న నవరత్నాల పేరుతో ప్రజలకు మోసం చేశారాని, హోదాసాధన కోసం ఒక్క పోరాటం చేయలేదన్నారు. చంద్రబాబు నాయుడు రాజధాని ఆమరావతి అని సింగపూర్ చూపి గ్రాఫిక్స్‌లో చూపారని, జగన్ మూడు రాజధానులని ఒక్క రాజధాని కట్టారా అని ప్రశ్నించారు. హోదా వస్తే పరిశ్రమలు వస్తాయని, మన బిడ్డల బ్రతుకులు బాగు పడుతాయన్నారు. హోదా సాధనలో వైసిపి,టిడిపిలు నోరు మెదపడం లేదన్నారు. రాజన్న పాలనలో రైతాంగం పండగని, జలయజ్ఞం రాజన కల అని అన్నారు. చివరికి ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు పోతూ మరణించారని గుర్తు చేశారు. అదే జగన్ పాలనలో రైతులకు గిట్టుబాటు ధరలేదని, పరిహారం అందడం లేదని, స్థిరీకరణ నిధి లేదన్నారు. అంతేకాకుండా ఫీజు రీయంబర్స్‌మెంట్ లేక నిరుపేద విద్యార్థులు విద్య దూరమైయ్యారని, జాబ్ క్యాలెండర్ లేదని, 30 వేల పోస్టులు వున్నా, మెగా డీఎస్సీ కన్నా దగా డీఎస్సీతో అదీ ఎన్నికల ముందు వెసారని ఆరోపించారు. గత 5 యేళ్లుగా ప్రజల ముందుకు, కనీసం ఎమ్మెల్యేలకు కనిపించని సీఎం ఎన్నికలు వస్తున్నాయని సిద్ధం అంటూ మళ్ళీ ప్రజలను మోసం చేసేందుకే వస్తున్నారని విమర్శించారు. ఇలాంటి దగా ముఖ్యమంత్రి అవసరమా అని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మించారా..? హోదా సాధించారా..? బిడ్డల బాగు కోసం ప్రాజెక్టు సాధించారా..? అవేవీ చేయకుండా మళ్లీ ఎన్నికల ముందు మూటలతో వస్తున్నారని అన్నారు. మూటల డబ్బు మీదే, డబ్బు తీసుకుని మేలు చేసే వారికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. జగనన్న మద్యం బ్రాండ్లతో ప్రత్యేక హోదా, రాజధాని సాధించారన్నారు. రాహుల్ గాంధీ అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకం హోదాపైనే అన్నారు. హోదా కోసం, మీ బిడ్డలు బాగు కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, రాజన్న రాజ్యం సాధించాలని విజ్ఞప్తి చేశారు.

బహిరంగ సభ ప్రారంభంలో నగరి ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ 'ఎల్లార్కం వణక్కం, నాన్ యార్ తెరిమిల్లా..? రాజశేఖరరెడ్డి పొన్నూ' అంటూ తమిళభాషలో ప్రారంభించి ఆకట్టుకున్నారు. రాజన్న బిడ్డపై సోషల్ మీడియాలో ఎకిలిగా మాట్లాడుతుంటే, పోస్టులు పెడుతుంటే అన్న జగన్ స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. మీరా రాజన్న రాజ్యం సాధించేదని ప్రశ్నించారు. నగరి ఎమ్మెల్యే, మంత్రి రోజా నగరికి ఏమీ చేయలేదని, ఆమె భర్త, అన్నదమ్ములు మంత్రులుగా చెలామణీ అవుతూ మైనింగ్, శాండ్ దోచుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇది చాలదన్నట్టు లేఅవుట్లు వేసే వారి నుంచి ప్లాట్లు లేదా గిఫ్టు ఇవ్వాలని, లేదంటే కన్ను పడిందంటే ప్లాట్లు మాయమైపోటాయన్నారు. ఒక మహిళగా అంగన్వాడీ మహిళల సమస్యలు పరిష్కారం చేయడంలో చొరవ చూపకపోవడం విడ్డూరంగా వుందన్నారు. అలాగే పవర్ లూమ్ కార్మికులకు విద్యుత్ రాయితీ ఇప్పించి ఆదుకోలేదని గుర్తు చేశారు. తాను తెలంగాణలో పార్టీని మూసేసి ఏపీలో ఎదో సాధించాలని వచ్చారంటూ విమర్శించడం విడ్డూరంగా వుందన్నారు. తెలుగు దేశం పార్టీలో ఉన్నపుడు రాజశేఖరరెడ్డిని గుడ్డలూడదీసి కొడతామన్న మాటల్ని వైఎస్సార్ అభిమానులు మరిచిపోలేదని గుర్తు చేశారు. నోరు జారడం మానుకోవాలని మంత్రి రోజాకు హితవు పలికారు. కాగా నగరి ఓంశక్తి ఆలయం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సభలో మాజీ ఎంపీపీ రామచంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరగా ఆయనకు ఆమె కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. మాజీ పీసీసీ అధ్యక్షులు రఘువీరారెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శులు బాబు, చిరంజీవి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఢిల్లీ, కార్యదర్శి దేశయ్య,వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్ రెడ్డి, పురుషోత్తంరెడ్డి, అల్లాబక్ష్, కుమార్, నటరాజ మొదలియార్, సుధాకర్ బాబు పాల్గొన్నారు.

సిఐటియు నేతలకు పోలీసు నోటీసులు

ప్రభుత్వ చర్య అప్రజాస్వామికం: కందారపు మురళి

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: ఈనెల 12వ తేదీన యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో విజయవాడలో తలపెట్టిన ధర్నాకు హాజరు కావద్దని తిరుపతి అలిపిరి పోలీసులు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, మరి కొందరు నేతలు, విద్యుత్ కార్మికులకు ఆదివారం నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా కందారపు మురళి మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులకు ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా తాజా పిఆర్‌సి ప్రకారం వేతనాలు కూడా పెంచలేదని ఆరోపించారు. కాంట్రాక్ట్ కార్మికుల పట్ల తీవ్రమైన వివక్షను ప్రభుత్వం ప్రదర్శిస్తున్నదని తీవ్రంగా విమర్శించారు. వాచ్‌మెన్ నుంచి షిఫ్ట్ ఆపరేటర్లుగా ప్రమోషన్ పొందిన కార్మికుల విషయంలోనూ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తున్నదని అన్నారు. ప్రమోషన్ ఇచ్చి ఆపరేటర్లుగా ఉద్యోగాల్లోకి తీసుకున్న విద్యుత్ సంస్థ పాత ఆపరేటర్లకి ఒక వేతనం కొత్త ఆపరేటర్లకి మరో వేతనం అందిస్తూ వివక్ష చూపుతున్నదని ఆరోపించారు. విద్యుత్ సంస్థలో వేలాది మంది కార్మికులు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, మీటర్ రీడర్లులు, స్టోర్ హమాలీలు వంటి రకరకాల పేర్లతో శ్రమ దోపిడికి గురిఅవుతున్నారని కందారపు మురళి ఆరోపించారు. సమస్యలు పరిష్కరించాలని, ఆందోళనలకు పిలుపు ఇచ్చినప్పుడల్లా తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించడం ప్రభుత్వంకు ఆనవాయితీగా మారిందని ఆఖరికి ఎన్నికల సమయంలోనూ ప్రభుత్వం తన వైఖరి మార్చుకోకుండా అ ప్రజాస్వామిక పద్ధతులకు పాల్పడుతూ నోటీసులు ఇవ్వడం అన్యాయమని కందారపు మురళి విమర్శించారు. ఎవరెన్ని ఆటంకాలు కల్పించినా విజయవాడలో ధర్నా చౌక్ వద్ద వేలాది మందితో విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు తమ నిరసన తెలియజేస్తారని సమస్యల పరిష్కారంకై పోరాటాన్ని కొనసాగిస్తారని పేర్కొన్నారు.

'పరీక్ష'ల కాలం

- మార్చి 1న ఇంటర్ పరీక్షలు
- 18 నుంచి పదో తరగతి పరీక్షలు
- జిల్లాలో 30,921 మంది విద్యార్థులు
- 162 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు
- ఆరు ఫ్లయింగ్ స్క్వార్డులు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: పరీక్షల కాలం మొదలైంది. పది, ఇంటర్ విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్నారు. వీటికి విద్యార్థులను సిద్ధం చేసే దిశగా అధికారులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. జిల్లాలలో పది, ఇంటర్ పరీక్షల్లో ముందంజలో నిలిచే దిశగా కసరత్తు ప్రారంభించారు. జిల్లాలో ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు ఈనెల 11 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. మార్చి 1 నుంచి వార్షిక పరీక్షలు జరగనున్నాయి. ముందుగా నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షల మొక్కుబడిగా జరుగుతాయనే విమర్శలు ఉన్నాయి. ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు అన్ని మండలాల్లోని పరీక్ష కేంద్రాల్లో గంట ముందు విద్యార్థులను అనుమతిస్తారు. పరీక్ష సమయం ప్రారంభం కాగానే బోర్డు నిబంధనల మేరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తారు. ఇంటర్ ప్రాక్టికల్స్ రెండు విడతల్లో నిర్వహిస్తారు.

11 నుంచి ప్రాక్టికల్ పరీక్షలు...

మొదటి విడత ఈనెల 11వ తేదీ నుంచి 15 వరకు, రెండో విడత 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఉంటాయన్నారు. మార్చి 1వ తేదీ నుంచి థియరీ పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తారు. పదవ తరగతి పరీక్షలు 18 నుంచి ప్రారంభం అవుతాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలకు అధికారులు సర్వసిద్ధం చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పరీక్షలు ముందుగానే ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లాలలో మార్చి ఒకటి నుంచి 20వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలు కూడా జరుగుతాయి. మార్చి 1వ తేదీ నుంచి థియరీ పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తారు. పది పరీక్షలకు ఉమ్మడి జిల్లాలలో పది పరీక్షలకు కారయంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఈనెల 18 నుంచి ప్రారంభం ముండగా, అందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసింది. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉండగా, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా యంత్రాంగం ప్రత్యేకదృష్టి పెట్టింది. కేంద్రాల వద్ద వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నది. ఉదయం 9 30గంటల నుంచి 12.45 గంటల వరకు పరీక్షలు జరగనుండగా, నిమిషం అలస్యమైనా అనుమతి ఇవ్వారు.

162 కేంద్రాలు ఏర్పాటు...

పదవ తరగతి పరీక్ష నిర్వహించడానికి జిల్లాలో 162 కేంద్రాలు ఏర్పాటు చేశారు 30,921 మంది పరీక్షలు రాయనున్నారు దీనికోసం 6 ఫ్లయింగ్ స్క్వాట్లను ఏర్పాటు చేశారు సమస్యాత్మక కేంద్రాలతో పాటు సెట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఓపెన్ పరీక్షల నిర్వహణ మార్చి ఒకటి నుంచి 19వ తేదీ వరకు జరుగుతుంది. పరీక్ష కేంద్రాలలో ప్రత్యేక ఏర్పాట్లు... పదో తరగతి పరీక్షలతో పాటు ఇంటర్ పరీక్షల్లో కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. పరీక్షలు రాసే విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా తాగునీరు అందుబాటులో ఉంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. దీంతోపాటు ఎండలకు విద్యార్థులు అలసిపోకుండా ఉండేందుకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. వీటితోపాటు బిపి, షుగర్ మందులు అందుబాటులో ఉంచాలని వైద్యులను సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద వైద్యులు అందుబాటులో ఉండేటట్టు చూడాలని సూచించారు. 144 సెక్షన్ అమలులో ఉండడంతో ఈపరీక్షలు ఎలాంటి ఆటంకాలు కలవకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూనుకుంటుంది.

స్కూళ్ల రూపురేఖల్లో మార్పులొచ్చాయి

- విద్యార్థులకు కౌన్సిలింగ్ అవసరం
- ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు ప్రోత్సహించాలి
- ఎంఈవో బాలాజీ

ప్రజాశక్తి- తిరుపతి సిటి

ప్రస్తుత ప్రభుత్వ హాయాంలో ప్రభుత్వ స్కూళ్ల రూపురేఖల్లో గణనీయమైన మార్పు వచ్చిందని, మారుతున్న పోటీ సాంకేతికతకు అనుగుణంగా నిరంతరం విద్యార్థుల్లో మార్పు అవసరమని తిరుపతి అర్బన్ ఎంఈవో-1 కొల్లు బాలాజీ తెలిపారు. స్థానిక ఎంఈవో కార్యాలయంలో ఇటీవల తనను కలిసిన 'ప్రజాశక్తి'తో ఆయన తన అభిప్రాయాలను పంచుకున్నారు. అవి ఆయన మాటల్లోనే...

ప్రజాశక్తి: తిరుపతిలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్ ఎన్ని?

ఎంఈవో: తిరుపతి అర్బన్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో కలిపి 321 స్కూల్స్ ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో 01, మున్సిపల్ కార్పొరేషన్‌వి 44, మండల పరిషత్‌వి 23, టిటిడి (ఎయిడెడ్) 08, ప్రయివేట్ స్కూల్స్ 242, కేంద్ర ప్రభుత్వ పరిధిలో 1, ఏపి ట్రైబల్ స్కూల్ 1 ఉన్నాయి.

ప్రజాశక్తి: నగరంలో స్కూల్ పరిధిలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు?

ఎంఈవో: తిరుపతి నగరంలో అన్ని స్కూల్స్‌లో కలిపి 66,745 మంది విద్యార్థులు ఉన్నారు. అందులో బాలురు 35,752, బాలికలు 30,993 మంది. ఇందులో ప్రభుత్వ పాఠశాలల్లో 15,290 మంది, ప్రయివేట్ పాఠశాలలో 51,455 మంది విద్యార్థులు విద్యనభ్యశిస్తున్నారు. గత ఏడాది పదో తరగతి పరీక్షలకు 684మంది విద్యార్థులు హాజరైతే 99.20 శాతంతో 679 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

ప్రజాశక్తి : నాడు- నేడు పనులు ఏ స్థాయిలో ఉన్నాయి?

ఎంఈవో: నాడు- నేడు పనుల కింత పేస్-1లో 22 స్కూల్స్, పేస్-2లో 43 స్కూల్స్, పేస్2ఏలో 11 స్కూల్స్ ఎంపికయ్యాయి. ఇప్పటికే 27 స్కూల్స్‌లో పనులు పూర్తయ్యాయి. మరో 16 స్కూల్‌లో పనులు ప్రారంభమయ్యాయి. మిగిలిన స్కూల్స్‌లో పనులు చివరిదశకు చేరుకున్నాయి. నాడు-నేడు అనేది ప్రభుత్వం తీసుకున్న మంచి పథకం, దీంతో ప్రభుత్వ స్కూల్స్ రూపురేఖలు మారుతున్నాయి.

ప్రజాశక్తి: విద్యార్థులు ట్యాబ్‌ల నిర్వాహణ ఎలా ఉంది?

ఎంఈవో: బైజూస్ ద్వారా తిరుపతిలో చదివే 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులను ప్రభుత్వ ఆదేశాలతో అందజేశాం. తిరుపతి నగరంలోనే రెండు సంవత్సరాలుగా 1856 మంది విద్యార్థులకు వాటిని అందించాం. ప్రతి సోమవారం ఆయా స్కూల్స్ పరిధిలో వాటి వాడకంపై తనిఖీ చేస్తున్నాం. ఇందులో 7 యాప్‌లు మాత్రమే ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందివ. పీచ్చర్‌స్కిల్ ఎక్స్‌ఫర్టును నియమించి, వాటి నిర్వాహణలో తలెత్తే సమస్యలను పరిష్కరిస్తున్నాం. విద్యార్థికి నిరంతరం మార్పు అవసరం. మారుతున్న ప్రపంచానికి తగ్గట్టు సాంకేతిక అందుపుచ్చుకోవాల్సిన అవసరం ఉంది.

ప్రజాశక్తి: గతానికి, ప్రస్తుత విద్యారంగానికి తేడా?

ఎంఈవో: విద్యారంగం ఎప్పుడు ఒకేలా ఉండదు. మేము చదువుకునే రోజుల్లో చెట్ల కింద తరగతులు నిర్వహించేవారు. ఒకరిద్దరు టీచ్చర్లే, పదోతరగతి, ఇంటర్ చదివిన వారే ఉపాధ్యాయులుగా ఉండేవారు. ఇప్పుడు ఆపరిస్థితి లేదు. స్కూల్స్ పెరిగాయి. ఉపాధ్యాయులు పెరిగారు. క్వాలిఫైడ్ టీచ్చర్స్ ద్వారా విద్యాబోధన జరుగుతోంది. పాఠశాలలో మౌలిక వసతులు పెరిగాయి. టెక్నాలజీకి అనుగుణంగా తరగతి గదిలో కూడా మార్పులు వస్తున్నాయి.

ప్రజాశక్తి: టీచ్చర్‌గా మీ అభిలాష ఎంటి?

ఇంటర్వ్యూ

ఎంఈవో: నేను బోధనను ఎక్కువగా ఇష్టపడుతాను. నాకు చిన్నప్పటి నుంచి టీచ్చరంటే మక్కువ. మానాన్న హెచ్ఎం కావడం వల్ల స్వతాహాగా ఉపాధ్యాయు వృత్తిపై గౌరవం ఎక్కువ. టీచ్చింగ్ అనేది నాకు ఫ్యాషన్, దానికి ఎక్కువుగా అడాప్ట్ అయ్యాను.

ప్రజాశక్తి: పోటీ ప్రపంచంలో విద్యార్థులు మానసికస్థైర్యం ఎలా ఉంది.?

ఎంఈవో: ప్రస్తుత పోటీ ప్రపంచంలో పోటీ తీవ్రంగా ఉంది. అందుకు తగ్గట్టుగా విద్యార్థి దశ నుంచే అవగాహన అవసరం. కరోనా తర్వాత విద్యార్థులు మానసికస్థైర్యంపై ప్రభావం పడింది. వారిలో మానసిక ఉల్లాసాన్ని తీసుకొచ్చేందుకు సైకోథెరఫిస్టు అవసరం, కౌన్సిలింగ్ ద్వారా పిల్లల్లో ఖచ్చితంగా మార్పును తీసుకురావచ్చు. అందుకు తగ్గట్టుకు ప్రభుత్వం కూడా చర్యలు తీసుకుంటుందని బావిస్తున్నాను. తల్లిదండ్రుల్లో కూడా ప్రోత్సాహం అవసరం. విద్యార్థుల ఎమోషన్స్ అర్థం చేసుకుని, వాళ్లతో స్నేహపూర్వకంగా ఉంటూ మార్పు తీసుకొచ్చేందుకు వారు కూడా కృషి చేయాలి.

రామకృష్ణయ్య, కస్తూరిబాయి దంపతులకు కార్వేటినగరం దేరాకండ్రిగలో కొల్లు బాలాజీ జన్మించారు. కార్వేటినగరం పాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యశించారు. బాలాజీ తొలిగురువు తండ్రి రామకృష్ణయ్యే. ఉన్నత చదువులు పూర్తి చేసియ 1989లో బుచ్చినాయుడు కండ్రిగలో జిఎస్‌టిగా ఉపాధ్యాయ వృత్తిలో చేరారు. 1992లో స్కూల్ అసిస్టెంట్‌గా నాగలాపురానికి బదిలీ అయ్యారు. అక్కడ నుంచి పదోన్నతిపై 2005లో హెచ్ఎంగా కడప జిల్లాలో వై.కోటలో పని చేశారు. 2013లో బదిలీపై ఉమ్మడి చిత్తూరు జిల్లా కందాడ, పల్లం ప్రాంతంలో పనిచేశారు. 2023 జూల్ 3వ తేది తిరుపతి ఎంఈవో-1గా బాధ్యతులు చేపట్టి. తిరుపతి ఎంఈవోగా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. 1993లో టీచర్‌గా విధులు నిర్వహించే వైఎన్.మాధవితో వివాహమైంది. వీరికి ఇద్దరు కుమారులు, వారిద్దరు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా స్థిరపడ్డారు.

తిరుమలలో ఏనుగులు హల్‌చల్

ప్రజాశక్తి- తిరుమల: తిరుమలలో ఏనుగుల గుంపు హల్‌చల్ చేసింది. ఆదివారం వేకువ జామున పార్వేట మండపం వద్ద ఏనుగుల గుంపు సంచరించి అక్కడున్న ఇనుప కంచెను, చెట్లను నెలకూల్చి రోడ్డుపైకి వచ్చి వెళ్లినట్లు సంఘటన స్థలాన్ని పరిశీలించిన అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. తిరిగి అవి రోడ్డుపైకి రాకుండా అటవీ ప్రాంతంలోకి తరలించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఆ ప్రాంతంలో వెదురు చెట్లు అధికంగా ఉండడంతో, ఆ చెట్టు కాసే పూలను తినడానికి ఏటా ఇదే నెలలో ఏనుగులు గుంపు పార్వేట మండపం పరిసర ప్రాంతాల్లో సంచరిస్తుంటాయని వారు అంటున్నారు. ఏనుగుల గుంపు సంచారంలో అప్రమత్తమైన టీటీడీ విజిలెన్స్ అధికారులు ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులను జాగ్రత్తగా వెళ్లాలను సూచిస్తున్నారు.

ఏనుగులు కూల్చిన గ్రిల్ కాంపౌండ్

మొదటి ఘాట్ రోడ్డులో ప్రమాదం

ఆలయ పరిచారకుడు మృతి

ప్రజాశక్తి- తిరుమల: తిరుమల నుంచి తిరుపతికి వెళ్ళే మొదటి ఘాట్ రోడ్డులో ద్విచక్ర వాహన ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఆదివారం సాయంత్రం మొదటి ఘాట్ రోడ్డులో 35వ మలుపు వద్ద బస్సును అధిగమించే క్రమంలో ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. మృతుడు శ్రీవారి ఆలయంలో విధులు నిర్వర్తించే పరిచారకుడు యతిరాజ నరసింహగా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రుయా ఆసుపత్రికి తరలించారు.

16 బంద్‌ను జయప్రదం చేయండి

- రౌండ్ టేబుల్ సమావేశం అఖిలపక్షం పిలుపు

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: ఈనెల 16న జరిగే బంద్‌ను జయప్రదం చేయాలని అఖిలపక్షం నాయకులు పిలుపునిచ్చారు. తిరుపతి బైరాగి పట్టెడలోని సిపిఐ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీలతో ఆదివారం రౌండ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, టిడిపి నాయకులు మునికృష్ణ, సిపిఐ ఎంఎల్ రామిశెట్టి వెంకయ్య మాట్లాడుతూ దేశంలో రెండవ దఫా బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం శరవేగంగా అమలు చేస్తోందని ధ్వజమెత్తారు. లాభసాటిగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కారు చవకగా అమ్మేసే ప్రయత్నం చేస్తుందని, ఇందులో భాగంగా మన రాష్ట్రంలో ఉన్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని అమ్మేసే ప్రయత్నంకు పూనుకున్నదని గుర్తు చేశారు. అలాగే వ్యవసాయ రైతు మూడు నల్ల చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చినందుకు ఢిల్లీ మహానగరంలో దాదాపుగా 700 రోజులకు పైగా రైతాంగ పోరాటం నిర్వహించడం జరిగిందని, ప్రధాని క్షమాపణలు చెబుతూ ఈ నల్ల చట్టాలను వెనక్కి తీసుకుంటున్నానని బహిరంగంగా ప్రకటించినా, ఇప్పటివరకు పార్లమెంటులో ఆ చట్టాలను వెనక్కి తీసుకుంటున్నట్లు గానీ రద్దు చేస్తున్నట్లు గానీ పట్టించకపోవడం చాలా దుర్మార్గమని విమర్శించారు. బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకురావడం అనేది చాలా దుర్మార్గమైన విషయమని అన్నారు. అలాగే ఉపాధిహామీ పథకాన్ని నీరుగారుస్తోందని, ఉపాధిహామీ కూలి రూ.600 పెంచాలని, 200రోజుల పని దినాలు కల్పించాలని, పట్టణ ప్రాంతాలకు ఈ పథకాన్ని అమలు చేయాలి డిమాండ్ చేశారు. 16సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ఈ పారిశ్రామిక సమ్మె గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని, అందుకోసం అన్ని రాజకీయ పార్టీల మద్దతు ఈ గ్రామీణ భారత్ బందుకు ఉంటుంది అని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించడం జరిగింది. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి, నగర ప్రధాన కార్యదర్శి ఎన్.డి రవి, ఏఐఎస్ఎఫ్ నాయకులు సాయి నవీన్ హరికృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, ఏఐటియుసి జిల్లా ఆఫీస్ బేరర్స్ ఉదయ్‌కుమార్, నాయకులు మహేంద్ర, పురుషోత్తం, సురేష్,

సమావేశంలో మాట్లాడుతున్న పి.మురళి

వెంకటేష్, ఏపీ బాల, ఆర్‌వి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు టౌన్: గూడూరు పట్టణంలోని సి.పి.ఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం వామపక్షాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం సి.పి.ఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశికుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు వెంకటరామిరెడ్డి, బి.వి.రమణయ్య, సురేష్, గోపీనాథ్, పెంచల ప్రసాద్, దారా కోటేశ్వరరావు, పుట్టా శంకరయ్య, మధు, శేఖరాచారి, కె.శ్రీనివాసులు, కె.ఉష, ఏ.ప్రసాద్, బి.చంద్రయ్య, రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: తలకోన శ్రీ సిద్దేశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించి పోస్టర్ను ఆదివారం ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆవిష్కరించారు. కుటుంబ సమేతంగా విచ్చేసి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని ఎమ్మెల్యేకి ఆలయ ఛైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, ఈవో జయకుమార్, ఆలయ ప్రధాన అర్చకులు ప్రసన్నశర్మలు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు సంబంధించి భక్తులకు కావాలసిన ఏర్పాట్లు, భద్రత పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

రైతు బజారులో 'సిల్వర్ జూబ్లీ'

ప్రజాశక్తి-గూడూరు టౌన్: పట్టణంలోని రైతు బజారు అసోసియేషన్ 25వసంతాలు పూర్తి చేసు కున్న సందర్భంగా సభ్యులు సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి జోగి శివకుమార్ అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో వ్యాపారస్తులకు భోజనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సుధాకర్, మణి, రాజగోపాల్, రమణయ్య, సుందరయ్య, స్వరాజ్ బాబు, ప్రమీల, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి: రాజేష్

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: సత్యవేడు ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని వైసీపీ సత్యవేడు ఇన్‌ఛార్జ్ నూకతోటి రాజేష్ అన్నారు. ఆదివారం బి.ఎన్ కండ్రిగలో వైసీపీ నాయకులు, కార్యకర్తలతో స్థానిక మార్కెట్ యార్డులో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా పరిచయం చేసుకొన్నారు. సత్యవేడుకు సీఎం జగనే అభ్యర్థిగా భావించి గెలిపించాలని కోరారు.

మహేష్‌కు డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి-క్యాంపస్: మహేష్ యానగంటికి డాక్టరేట్ ప్రదానం చేయడం జరిగిందని ప్రొఫెసర్ డాక్టర్ పంకజా కుమార్ శనివారం తెలిపారు. ఎన్.ఓ.ఓ కెమిస్ట్రీ ఆఫ్ మెటల్ ఆక్సిజన్, మెటల్, నిత్రోజీ, అడ్డక్ట్స్‌పై పరిశోధన చేయడం జరిగిందని వివరించారు. ఈ విద్యార్థి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ తిరుపతి నందు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పీహెచ్‌డీ అందుకున్న మహేష్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థి వ్యవసాయం కుటుంబంలో పుట్టి కష్టపడే డాక్టర్ చదువుకోవడం జరిగిందన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు బి.వి.రమణయ్య

ప్రజాశక్తి- గూడూరు టౌన్: ఆటో డ్రైవర్లు తప్పని సరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు బి.వి రమణయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో ఓజిలి ఆటో డ్రైవర్స్ జనరల్ బాడీ సమావేశం ఎస్కే.మహమ్మద్ బాషా అధ్యక్షతన జరిగింది. సమావేశంలో 40మంది ఆటో కార్మికులు, సీఐటీయూ యూనియన్ సభ్యత్వం తీసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు బాధ్యతగా ఉంటూ రోడ్డు భద్రతా నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రయాణికులు పట్ల సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. అలాగే ఈ నెల 16న రవాణా రంగం తలపెట్టిన బంద్‌ను జయప్రదం

చేయాలని కోరారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎస్కే.మహబూబ్ బాషా, కార్యదర్శి నూర్ కాలేశా, ఉపాధ్యక్షులుగా భాస్కర్, సహాయ కార్యదర్శిగా ఎస్.కె జంషీద్ అహ్మద్, ట్రెజరర్ సాయిప్రసాద్, కమిటీ సభ్యులుగా తొమ్మిది మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి బి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఈవోల సంఘం జిల్లా అధ్యక్షులుగా శంకరయ్య

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లా మండల విద్యాశాఖాధికారుల సంఘం-2 అధ్యక్షుడిగా మించల శంకరయ్య ఎన్నికయ్యారు. స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం తిరుపతి జిల్లా ఎంఈవోల సంఘం-2 నూతన కమిటీ ఎన్నిక జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా శంకరయ్య(పెళ్ళకూరు మండలం), ప్రధాన కార్యదర్శిగా కటారి సతీష్ బాబు (ఎర్రావారిపాలెం), కోశాధికారిగా నలుగూరు గున్నయ్య, గౌరవాధ్యక్షులుగా బాలయ్య, మహిళా కార్యదర్శిగా కాంచన, అసోసియేటెడ్ అధ్యక్షులుగా దయాకర్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా మస్తానయ్య, శిరిడి భాస్కర్ బాబు, భాస్కర్, జనార్ధన్

రాజు, నసీం ఆలీలు ఎన్నికయ్యారు.

మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మద్యం తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ వెంకట నరసింహులు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం కంచన పుత్తూరు గ్రామానికి చెందిన మణి మద్యం తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. అతని వద్ద నుంచి 10మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

డాక్టర్ పెంచలయ్యకు సన్మానం

ప్రజాశక్తి-నాయుడుపేట: నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.పెంచలయ్యను ఆదివారం నెల్లూరు పార్లమెంటు తెలుగు మహిళ అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి ఘనంగా సన్మానించారు. పట్టణంలోని డాక్టర్ పెంచలయ్య నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలసిన పనబాక భూలక్ష్మి దంపతులు ఆయనకు శాలువాలుకప్పి, పుష్ప గుచ్చాలు అందజేశారు. కార్యక్రమంలో చిన్న గంగయ్య, గంగాధరయ్య, గంగరాజు, బాలయ్య తదితరులు ఉన్నారు.

'డాక్టర్ రవి రాజు సేవలు అభినందనీయం'



రవిరాజును సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: ఉత్తమ అవార్డు గ్రహీత ఉమ్మడి జిల్లా ఇమినేషన్ అధికారి డాక్టర్ రవిరాజు సేవలో అభినందనీయం పుత్తూరు వాకర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి చిన్నపిల్లల వైద్యనిపుణులు ఆర్ముగం కొనియాడారు. ఆదివారం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తమ అవార్డు పొందిన డాక్టర్ రవి రాజు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కేఎల్ మూర్తి, కార్యదర్శి మునికృష్ణయ్య, మాధవ నాయుడు, గోపికృష్ణ, చెంచయ్య, రఘునాథ రెడ్డి, రఫీ అహ్మద్, యువరాజు సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-క్యాంపస్: ఎస్వీయూలోని ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు విసి ఆచార్య శ్రీకాంత్ రెడ్డి, మాజీ విసి ఆచార్య రాజారెడ్డితో కలసి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఎస్వీయూలోని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులకోసం హాస్టల్ సముదాయ బిల్డింగ్ కోసం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విసి ఆచార్య శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ పూర్వ విద్యార్థులు రూ.16కోట్లతో 500మంది విద్యార్థులు ఉండేలా వసతి సముదాయాన్ని నిర్మించడం ఆనందంగా ఉందన్నారు. దాత రఘునాథరెడ్డి అందించిన రూ.10లక్షలతో సెమినార్ హాల్ నవీకరణ జరిగిందన్నారు. దాదాపు 200మంది విద్యార్థులు సదస్సులో పాల్గొనే అవకాశం వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య దామోదర్ రెడ్డి, భాను తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అప్స సమావేశం

నూతన కమిటీ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతిలోని రినెస్ట్ హోటల్‌లో అప్స(ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్‌అసోసియేషన్)రాష్ట్రమహాసభ ఆదివారం జరిగింది. ఈ సభకు రాష్ట్ర, అన్ని జిల్లాల కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారని రాష్ట్ర అధ్యక్షులు సుబ్రమణ్యంరాజు తెలిపారు. ఈ సమావేశంలో నూతన రాష్ట్ర, కౌన్సిల్, జోన్, జిల్లా స్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకున్నామన్నారు. ప్రైవేట్ పాఠశాలల వివిధ సమస్యలపై చర్చించామన్నారు. ఈ సమావేశానికి తిరుపతి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రమేష్‌బాబు, లోకేష్, రవిచంద్రరెడ్డి, రాజారెడ్డి, రవి, రాజేష్, రాజు, గంగయ్య, హేమకుమార్, మురళి మోహన్, చంద్రశేఖర్, విజయ్, రామకృష్ణ, మాధవి, తేజస్వి, గౌతమీ 250మంది అప్స సభ్యులు పాల్గొన్నారు.

ముగిసిన త్యాగరాజ స్వామి సంస్మరణ ఉత్సవాలు

ప్రజాశక్తి-క్యాంపస్: మూడు రోజులగా రాగరసజ్ఞ, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం యొక్క సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న త్యాగరాజ స్వామి సంస్మరణ మహోత్సవములు ఆదివారం ముగిశాయి. త్యాగరాజ స్వామి సంగీత కీర్తనలను ఈ ఉత్సవములు ద్వారా వివిధ కళాకారుల ద్వారా, సంగీత శాస్త్రజ్ఞుల ద్వారా అత్యంత వైభవంగా విశ్వవిద్యాలయం యొక్క ఇండోర్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో దేశంలోని సుప్రసిద్ధ సంగీత విద్వాంసులు, కళాకారులు విచ్చేసి సంగీత శాస్త్ర పాఠవాన్ని ప్రదర్శించారు.

ఘనంగా కుక్ ఫెస్ట్

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: ప్రముఖ నూనెల కంపెనీ గోల్డ్ విన్నర్ సౌజన్యంతో విజె ఈవెంట్స్ ఆధ్వర్యంలో కుక్‌పెస్ట్ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కరకంబాడీ రోడ్డులోని ఓ ప్రైవేట్ హోటల్లో జరిగిన కార్యక్రమానికి గోల్డ్ విన్నర్ సంస్థ రీజనల్ సేల్స్ మేనేజర్ వాసుదేవ మూర్తి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోల్డ్ విన్నర్ నూనెలు వంటల్లో మరింత రుచిని పెంపొందిస్తుందన్నారు. దానిని నిరూపించి, వినియోగదారులకు చేరువ చేసేందుకు ఇలాంటి కుక్ పేస్ట్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నమన్నారు. తిరుపతిలో ఇలాంటి కార్యక్రమాన్ని ఇప్పుడు రెండోసారి నిర్వహిస్తున్నామన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది స్పందన మరింత పెరిగిందన్నారు. తమ అంచనాలకు మించి మహిళలు ఈ పోటీల్లో పాల్గొనేందుకు ముందుకు రావడం శుభ పరిణామం అన్నారు. అనంతరం నాలుగు విడతలుగా నిర్వహించిన పోటీలలో పాల్గొన్న మహిళలు, తయారు చేసిన రకరకాల వంటకాలు ఆహుతుల్ని నోరూరించాయి. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోల్డ్ విన్నర్ సేల్స్ జనరల్ మేనేజర్ సైదసలీం ఉద్దీన్, తిరుపతి డీలర్ రవికుమార్, వీజే ఈవెంట్స్ ప్రతినిధులు, ప్రముఖ వంట మాస్టర్లు, మహిళలు పాల్గొన్నారు.

ఓటు.. ప్రతి పౌరుడి హక్కు

ప్రజాశక్తి-ఏర్పేడు: ఓటు ప్రతి పౌరుడి హక్కు అని యువనేస్తం అసోసియేషన్ అధ్యక్షులు మధురాంతకం మునిశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని చిందేపల్లి ఎస్టీ కాలనీలో ఏర్పేడు మండల కోఆర్డినేటర్ అరుణ అధ్యక్షతన ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వాలంటీర్లు లక్ష్మి, అంకయ్య, కవిత తదితరులు పాల్గొన్నారు.

ఘంటసాలకు ఘన నివాళి

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: ఘంటసాల 50వ వర్ధంతి సందర్భంగా తిరుపతి ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక ఘంటసాల సర్కిల్లోని ఆదివారం జరిగిన కార్యక్రమానికి ప్రముఖ సినిమా ప్రొడ్యూసర్ ఎలమంచిలి ప్రవీణ్ ముఖ్యఅతిథిగా, ఏ.ఈశ్వర ప్రకాష్ గౌరవ అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఫిలిమ్స్ సొసైటీ సభ్యులు ఘంటసాల శ్లోకాలను, పాటలను ఆలపించి, అతిథులు ఘంటసాలకి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈసందర్భంగా డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ ఘంటసాల లేని లోటు సినీ ప్రపంచానికి తీరనిదని, ప్రతి సంవత్సరం ఘంటసాల వర్ధంతిని పురస్కరించుకుని తిరుపతి ఫిలిం సొసైటీ వారోత్సవాలు నిర్వహించడం తిరుపతికి గర్వకారణమని, ఎంతమంది గాయకులు వచ్చిన ఆయనలేని లోటు తీర్చలేరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఫిలిమ్స్ సొసైటీ అధ్యక్షులు వై.యస్ బాబు, ప్రధాన కార్యదర్శి శేషగిరిరావు, కోశాధికారి ప్రసాదరావు, బుచ్చిబాబు, జెసి శంకర్ మేరీ జాయి, శాంత వాణి, అనసూయ, సుబ్రహ్మణ్యం, గాయకులు సోము ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ పరమేశ్వర రెడ్డికి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సాదారణ బదిలీలలో భాగంగా బదిలీపై వెళ్తున్న తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డిని జిల్లా పోలీసు అధికారులు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. తిరుపతిలోని కచ్చపి ఆడిటోరియం జిల్లా ఎస్పీ ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఆదివారం రాత్రి నిర్వహించారు.

మెగా డీఎస్సీ పేరిట వైసీపీ దగా

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: మెగా డీఎస్సీ పేరిట వైసీపీ సర్కార్ యువతను నిలువునా మోసం చేసిందని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. రాష్ట్రంలో 25వేల నుంచి 30వేలు వరకూ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే, కేవలం 6100 పోస్టులే భర్తీ చేస్తామని చెప్పడం దారుణమన్నారు. ఎన్నికల వేళ మరోసారి నిరుద్యోగులను మోసం చేయడానికే ఈ నోటిఫికేషన్ డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజంగా నిరుద్యోగులపై జగన్ సర్కార్‌కు ప్రేమ ఉంటే ఖాళీగా ఉన్న 30వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

వైసీపీలో చేరిక

ప్రజాశక్తి-గూడూరు టౌన్: మండలంలోని సంతదాసుపల్లి సర్పంచ్ ఆధ్వర్యంలో 30కుటుంబాలు వైసీపీ పార్టీలో చేరారు. వీరిని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ గురవయ్య, శ్రీనివాసులు రెడ్డి, గోపాల్ రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, గోవర్ధన్, సర్పంచ్ పెంచలయ్య పాల్గొన్నారు.

'వైసీపీకి అండగా నిలబడదాం'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: వన్నెకుల క్షత్రియులకు అన్ని రంగాల్లో సమ ప్రాధాన్యత కల్పించిన వైసీపీ ప్రభుత్వానికి అండగా నిలబడాలని ఆ సామాజికవర్గ నేత, మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో వైసీపీని మరోసారి అధికారంలోకి తీసుకొచ్చి సీఎం జగన్ రుణం తీర్చుకోవాలని సూచించారు. స్థానిక శివం కళ్యాణ మండపంలో ఆదివారం వన్నెకుల క్షత్రియ జైత్రయాత్ర మహాసభ జరిగింది. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ, ఎమ్మెల్సీలు డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, భరత్, స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. వన్నెకుల క్షత్రియులకు చట్టసభలతో పాటు స్థానిక సంస్థల్లో అత్యధిక అవకాశం కల్పించిన ఏకైక పార్టీ వైసీపీ అని వెంకటరమణ తెలిపారు. రష్ అధినేత డాక్టర్ సిపాయి సుబ్రమణ్యంకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడంలో, పలువురికి నామినేటెడ్ పదవులు ఇప్పించడంలో దానికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి చూపిన చొరవ మరువ లేనిదని కొనియాడారు. ఆయనకు శ్రీకాళహస్తి ప్రాంత వన్నెకుల క్షత్రియులు అండగా నిలబడాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేను గెలిపించుకుని రుణం తీర్చుకుంటానని ఎమ్మెల్సీ అన్నారు. రత్నంరెడ్డి, వెంకటరెడ్డి, బుజ్జి రెడ్డి, బాలాజీ రెడ్డి, లక్ష్మిపతి, మురళికృష్ణ, మధురెడ్డి, భరత్‌రెడ్డి, దామురెడ్డి, జగదీష్ రెడ్డి, పెరుమాళ్‌రెడ్డి, ముని కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'చంద్రబాబును సీఎం చేయడమే లక్ష్యం'

ప్రజాశక్తి-నారాయణవనం: చంద్రబాబును సీఎం చేయడమే లక్ష్యం అని టీడీపీ తిరుపతి పార్లమెంటు ఇన్‌ఛార్జ్ గొల్ల నరసింహ యాదవ్ అన్నారు. ఆదివారం నారాయణవనంలో టీడీపీ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవాన్ని మండల కార్యదర్శి గిరిబాబు ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి నరసింహయాదవ్‌తో పాటు టీడీపీ సత్యవేడు ఇన్‌ఛార్జ్ హెలెన్ పాల్గొన్నారు. టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు సమిష్టి కృషి చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ఎస్‌సీవీ నాయుడు, హేమలత, సత్యవేడు నియోజకవర్గ పరిశీలకులు చంద్రశేఖర్ నాయకులు పాల్గొన్నారు.

'టీడీపీ గెలుపే ధ్యేయం'

ప్రజాశక్తి-గూడూరు రూరల్: టీడీపీ గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఏపీ వారియర్స్ నియోజకవర్గ టీం సభ్యులు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలన్నారు. రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత విపత్కర పరిస్థితులను సరిచేయాలంటే చంద్రబాబు సీఎం కావాల్సి ఉందన్నారు. టీడీపీ, జనసేన పొత్తులో భాగంగా అధికారం చేపడితే 20లక్షల ఉద్యోగాలు రూపకల్పనకు సిద్ధం చేస్తారన్నారు. కార్యక్రమంలో నాయకులు లీలావతి, శ్రావణి, ప్రణీత్‌యాదవ్, సునీల్, సందీప్, కళ్యాణ్‌కృష్ణ, వెంకటసాయి పాల్గొన్నారు.

దయాకర్ రెడ్డికి నివాళి

ప్రజాశక్తి-కోట: మండలంలోని నెల్లూరుపల్లి కొత్తపాలెంకు చెందిన చెందిన మాజీ సహకార సంఘం ఛైర్మన్, మాజీ సర్పంచ్, మాజీ సాగునీటి సంఘం అధ్యక్షులు పెనుబోలు దయాకర్‌రెడ్డి మృతి చెందారు. వైసీపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు రాంకుమార్‌రెడ్డి ఆదివారం దయాకర్‌రెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. భక్తవత్సల రెడ్డి, షనీల్‌కుమార్ రెడ్డి, నాగూర్‌రెడ్డి, విజయసారథి రెడ్డి, హరిచంద్రా రెడ్డి తదితరులు నివాళులర్పించారు.

'ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని సాగనంపాల్సిందే'

ప్రజాశక్తి-రామచంద్రపురం(చంద్రగిరి): వైసీపీ పాలనలో చంద్రగిరి భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లిపోయిందని, నియోజకవర్గంలోని అన్ని వ్యవస్థలు ప్రమాదంలో ఉన్నాయని చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని", "బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆయన తిరుపతి రూరల్ మండలం, లింగేశ్వర నగర్ పంచాయితీలో పర్యటించారు. పులివర్తి నాని ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మినీ మేనిఫెస్టో లోని అంశాలపై అవగాహన కల్పించారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న అరాచక పాలన గురించి ప్రజలకు తెలియజేశారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని సాగనంపాల్సిందేనని పులివర్తి నాని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలి: మహేష్

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పవన్‌కళ్యాణ్ ఆశయాలను నెరవేర్చాలంటే నగరి నియోజకవర్గ టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకోవాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మెరుపుల మహేష్ పిలుపునిచ్చారు. ఆదివారం పుత్తూరులో కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాబో ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానాలపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, రమేష్‌బాబు, కృష్ణయ్య, జగదీశ్వర్‌రాజు, స్వామినాథన్, ఉపేంద్ర, వెంకటముని, దేవా, శివలింగం, మునిశేఖర్‌యాదవ్, గజేంద్ర పాల్గొన్నారు.

చిన్నపిల్లలు ఆరోగ్యంగా ఉండాలనే..: పులివర్తి

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: చిన్నపిల్లలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతోనే మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు పులివర్తి సుధారెడ్డి అన్నారు. పట్టణంలోని ఓ కళ్యాణ మండపంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. చిన్నారులకు పులివర్తి త్రిష్యరెడ్డి వైద్య సేవలు అందించారు.

సాగర్ ఆక్వాపీడ్స్ ప్రారంభం

ప్రజాశక్తి-కోట: మండలంలోని దొరువుకట్ట గ్రామానికి చెందిన దువ్వూరు రమణారెడ్డి, తనయులు సాయి కృష్ణారెడ్డి, దువ్వూరు సాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో కోట గవర్నమెంట్ హాస్పిటల్‌కి వెళ్ళే దారి సమీపంలో కోట మెయిన్ రోడ్డులో నూతనంగా సాగర్ ఆక్వా పీడ్స్, కెమికల్స్, ట్రేడర్స్‌ను నూతనంగా ప్రారంభించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసిపి సీనియర్ నాయకులు పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి హాజరైయ్యారు. కార్యక్రమంలో నాయకులు ధనంజయరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, దశరథరామిరెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, భక్తవత్సలరెడ్డి, నాగూర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిక

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పట్టణంలోని 17వ వార్డులోని వైసీపీకి చెందిన పుణ్యకోటి, సుబ్రహ్మణ్యం, గోవర్ధన్, చెంగల్రాయుడు, సుమన్, భరత్, గురప్ప, వాసు, మునిశేఖర్, దొరస్వామిలు టీడీపీ నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గాలి భాను ప్రకాష్ సమక్షంలో పార్టీలో చేరారు. ఆయన పార్టీ కండువా కప్పి వారిని ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు చినబాబు, జీవరత్ననాయుడు, ఎన్‌ఎన్ ధనపాల్, ఆనంద్, గుర్రప్ప పాల్గొన్నారు. అనంతరం గాలి భానుప్రకాష్ 20వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE :: TIRUPATI
L.P. No. 51 OF 2022

BETWEEN:-
K. Jayasekhar Reddy ... Petitioner
And
Bhasyam Aruna Jyothi others ....Respondents

NOTICE TO RESPONDENT NO. 2 & 3

To
Res.No.2 Goli Sambasiva Rao, S/o G. Venkateswara Rao, Hindu, aged about 55 years, Residing at D.No. 1-31, Timminaidu palem Village, Tirupati, Tirupati Urban Mandal, Tirupati District. Aadhar No:6598 3268 4587, Cell No : 9010965130
Res.No.3 Samadi Hariprasad, S/o Samadi Bhaskaraiah, Residing at D.No. 1-48, Timminaidu palem Village, Tirupati, Tirupati Urban Mandal, Tirupati District. Aadhar No:784515491256, Cell No : 9846524587

The above petition stands posted for your appearance on 05-02-2024 at 10.30 A.M either in person or through counsel else the matter will be decided exparte.

Advocate for petitioner
D.L.R. BALAKRISHNA SATYAM, LL.M.,
CH.V.B. MURALIKRISHNA, LL.B.,
ADVOCATES

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM-X ADDITIONAL DISTRICT JUDGE::TIRUPATI
MVOP No. 38 OF 2023

Gundlapalli Siva Kumar .....Petitioner
And
1. Kakularam Kumar Reddy (Rider)
2. B.Muni Padmaja (Owner)
3. Shriram General Insurance Company Limited Rep.by its Divisional Manager, Tirupati. ....Respondents

Notice to the Respondent No. 2

B. Muni Padmaja (Owner)
W/o. Late Suresh, Hindu, Aged 43 Years, Owner of the Motor Cycle bearing Regd.No.AP03 CU 1948, Residing at Door No.18-01-90-9/50, ASR Colony, Tirupati, Chittoor District.
Sir,
Please take notice that the Accident O.P. was filed by the Petitioner for Rs. 10,00,000/- and the same has been posted on 28-02-2024 for your appearance. Please attend on that day before the above said court by 10.30a.m. and file your objections if any. Otherwise the matter will be decided exparte.
Hearing Date: 28.02.2024

Sd/- M. Jaya Chandra Reddy
Advocate for Petitioner
Tirupati, Cell: 9440763887.

మహారాజరాజశ్రీ గౌరవ 4వ అదనపు జిల్లా జడ్జీ తిరుపతి వారి కోర్టులో
I.A.No.89/2021
O.S.No.57/2018

పి.చంద్రశేఖర్ ....వాది
V/s
సి.రాజేశ్వరమ్మ మరియు వగైరాలు ...ప్రతివాది

Notice to the Respondent No. 22

టి.మునిశేఖర్, S/o. టి.రామదాస్, ప్రైవేటు ఉద్యోగి, ప్రస్తుత నివాసము, డోర్ నెం.2-2-235/బి, మంచి నీళ్ళగుంట, నాగాలమ్మ గుడి దగ్గర, తిరుపతి. సెల్: 8008655504.

పై దావాను వాది 1 నుండి 4 ప్రతివాదులపై భాగపరిష్కారము కోరుతూ, పై కోర్టులో దాఖలు పరచి ఉన్నారు. సదరు దావా విచారణలోఉండగా 2 మరియు 4 ప్రతివాదులు మీతో పాటు మరికొంత మందితో కలసి మోసపూరితమైన పత్రములు సృష్టించుచున్నారు. అందు నిమిత్తమై మనుపుదారు మిమ్ములను పైదావాలో 22వ ప్రతిపాదిత-ప్రతివాదిగా చేర్చుటకు వేసుకున్న పై మనుపులో మీకు ఏలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల తేది 22.02.2024 పగలు 10:30 గంllలకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనంతట పై మనువు మీ పరోక్షమున తీర్మానించబడునని తెలుపడమైనది.
వాయిదా: 22.02.2024

N. RAVI KUMAR, B.A., B.L
B. SREERAMULU, B.A., LLB.
Advocate, 19-8-178, SBI Colony,
Tirupati - 517 501, Cell:9959762439